క్లుప్తంగా

టీడీపీ వేధింపులు తాళలేక రాజీనామా



ఎంపీడీఓ మోహన్‌మురళికి రాజీనామా పత్రాలు అందిస్తున్న వలంటీర్లు

శ్రీరంగరాజపురం: మండలంలోని ముద్దుకుప్పం సచివాలయ పరిధిలోని వలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న కే.సురేష్, టి.విజయ్, టి.రెడ్డెప్ప, టి.ఆనంద్‌రాజ్, వి.రామ్మూర్తి తన విధులకు రాజీనామా చేశారు. బుధవారం ఈ మేరకు మండల అభివృద్ధి అధికారి మోహన్ మురళికి రాజీనామా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్నామని, టీడీపీ నాయకుల వేధింపులు కారణంగా మనస్తాపానికి గురై రాజీనామా చేశామని తెలిపారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

వెదురుకుప్పం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లో 2024–25 సంవత్సరానికి గానూ మొదటి విడత అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ భైరవుడు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఐటీఐలో కోపా(కంప్యూటర్ కోర్సు), డ్రస్ మేకింగ్(టైలరింగ్), మెకానికల్ డీజిల్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్10న సాయంత్రం 5 గంటలలోపు వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొచ్చి వెరిఫికేషన్ చేసుకోవాలని కోరారు. వెరిఫికేషన్ చేసుకున్న అభ్యర్థులు జూన్18 నుంచి 26 వరకు చిత్తూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. వివరాలకు 95337 23022, 95333 94950లో సంప్రదించాలని కోరారు.

సెబ్ స్టేషన్‌లో తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్

నగరి: స్థానిక ఎస్‌ఈబీ స్టేషన్‌ను డిప్యూటీ కమిషనర్ టి.విజయశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఎన్నికల నాకాబందీ నిమిత్తం నగరికి విచ్చేసిన ఆయన స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. అనంతరం నగరి నుంచి పుత్తూరు మార్గంలో పోవు వాహనాలను ఆపి నాకాబందీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ మాధవి, ఎస్‌ఐ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోజమ్మను గెలిపించండి



నింద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

నింద్ర: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నగరి ఎమ్మెల్యేగా రోజమ్మను మరోమారు గెలిపించండి అంటూ మండల కేంద్రం నింద్ర ఆదిఆంధ్రవాడ, దళితవాడల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నతోనే సాధ్యమని తెలిపారు. నగరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రోజా నాయకత్వంలో సాధ్యమవుతుందని, వచ్చే ఎన్నికల్లో మరోమారు మంత్రి రోజాను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ శుభ, సర్పంచ్ బాబురెడ్డి, నాయకులు శ్యామ్‌లాల్, మునస్వామి, రాజయ్య, మురళి, సంపత్, కాటయ్య, రాము, చార్లీ, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నేర చరితులకే టీడీపీలో అగ్రతాంబూలం

- ఎక్కువ కేసులు ఉన్న వారికే టీడీపీలో ప్రాధాన్యం
- లోకేష్ మాటలను నిజం చేస్తున్న నగరి టీడీపీ ఇన్‌చార్జ్ గాలి భానుప్రకాష్
- తాజాగా చోరీ కేసుల్లో నిందితుడికి టీడీపీ కండువా వేసి చేర్చుకున్న వైనం
- ఇదేం ఖర్మరా నాయన అంటున్న నగరి ప్రజలు



టీడీపీలో చేరిన నేరచరితులతో నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్

నగరి: ప్రతి రోజూ ఎవరికో ఒకరికి పచ్చ కండువాలు వేసేయాలి.. ముఖ్యంగా వారికి నేరచరిత్ర ఉంటే మరింత ప్రాధాన్యం ఇద్దాం అన్నట్లు ఉంది టీడీపీ నేతల ధోరణి. ఇదే సందర్భంలో తమకంటూ ఒక పార్టీ ఉందంటూ నేరచరితులు కూడా టీడీపీ వైపు పరుగులు తీస్తున్నారు. తాజాగా బుధవారం తడుకుపేటకు చెందిన అమాస్య దేవేంద్ర అండ్ గ్యాంగ్ గాలి భానుప్రకాష్ సమక్షంలో పచ్చ కండువా కప్పుకున్నారు. వీరు టీడీపీలో చేరడం చూసి స్థానిక ప్రజలు విస్తుపోయారు. దీనికి కారణం.. అమాస్య దేవేంద్రపై ఇప్పటికే పుత్తూరు, నారాయణవనం, కేవీబీ పురం, తిరుచానూరు, గాజులమండ్యం, వడమాలపేట పోలీస్ స్టేషన్లలో మోటార్ సైకిళ్ల దొంగతనానికి సంబంధించి 9 కేసులు ఉన్నాయి. ఇవేగాక గంజాయి తరలింపు, ఇళ్లలో చోరీలకు సంబంధించి కూడా వీరిపై పలు కేసులు ఉన్నట్లు గ్రామస్తులే చెబుతున్నారు. మోటార్ సైకిళ్ల దొంగతనాల నుంచి గంజాయి సరఫరా వరకు కేసుల్లో ఉన్నవారిని నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ టీడీపీలోకి ఆహ్వానిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఎక్కువ కేసులు ఉన్న వారికే పార్టీలో ప్రాధాన్యత అని లోకేష్ చెబుతుండడానికి అసలైన అర్థం ఇప్పుడే ప్రజలకు బోధపడుతోంది. ఇప్పటికే ఆ పార్టీలో ఉన్నవారిలో పలువరిపై గంజాయి తరలింపు కేసులు, స్మగ్లింగ్ కేసులు, హత్యాయత్నం కేసులు ఉన్నాయి. ప్రస్తుతం ఆ తరహా నేతలే టీడీపీలో చేరుతుండడంతో టీడీపీ నేరచరిత్ర ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి తేట తెల్లమవుతోంది.



A-2 ... Nagari Mandal, Chittoor Dist ...
A-3 ... Puttur Mandal, Tirupati Dist ...
A-4 M. Naresh Babu @ Naresh ...
It is to submit that the accused A-1 to A-4 whose name and address ... are resident of the above ... address and they are close to each other.
The offence took place i.e., Puttur Town & Municipality, Tirupati Dist ... limits of Puttur UPS and within the jurisdiction of the Hon'ble court.

అమాస్య దేవేంద్రను మోటార్‌సైకిళ్ల చోరీ కేసులో రిమాండ్‌కు పంపినట్లు నోటీసు



The accused was involved in 9 property cases i.e.,

1	Cr.No.238/2021 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
2	Cr.No.48/2023 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
3	Cr.No.199/2023 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
4	Cr.No.200/2023 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
5	Cr.No.201/2023 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
6	Cr.No.203/2023 U/s 379 IPC (Motorcycle theft)	Puttur UPS
7	Cr.No.87/2023 U/s 379 IPC (Motorcycle theft)	Narayanavanam PS
8	Cr.No.88/2023 U/s 379 IPC (Motorcycle theft)	Narayanavanam PS
9	Cr.No.57/2023 U/s 379 IPC (Motorcycle theft)	KVB Puram PS
10	Cr.No.337/2023 U/s 379 IPC (Motorcycle theft)	Tiruchanur PS
11	Cr.No.217/2023 U/s 379 IPC (Motorcycle theft)	Gajulamandyam PS
12	Cr.No.103/2023 U/s 379 IPC (Motorcycle theft)	Vadamalapeta PS

The accused A-1 to A-4 native of other state i.e., Tamilnadu, if the ... released on bail, it is very difficult to trace them and they did not attend for prosecution.
If the accused A-1 to A-4 were released on bail, there may be likely chance ...

వివిధ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు



ప్రచారం చేస్తున్న సర్పంచ్ గోవిందయ్య

సంక్షేమానికి పట్టం కట్టండి

వెదురుకుప్పం: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన జగనన్నకు పట్టం కట్టాలని గాండ్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పురుషోత్తం అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మయ్యపల్లె గ్రామ సచివాలయ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల తలరాతను మార్చిన సీఎం జగనన్న అని, నవరత్నాల పథకాలు మళ్లీ కొనసాగాలంటే జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా వెదురుకుప్పం, పచ్చికాపల్లం, నల్లవెంగనపల్లె, జక్కిదొన, పెరుమాళ్లపల్లె, తిరుమలయ్యపల్లె, ఆళ్లమడుగు, బ్రాహ్మణపల్లె, పాతగుంట, కొమరగుంట, మాంబేడు గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయరెడ్డి, సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్, సర్పంచ్‌లు శిల్ప, భువనేశ్వరి, గోవిందయ్య, రాజేశ్వరి, భారతి, శశికుమారి, బాబు, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీది బూటకపు మేనిఫెస్టో



ఎన్నికల ప్రచారంలో ఆర్కే సెల్వమణి

నగరి: రానున్న ఎన్నికల్లో టీడీపీ బూటకపు మేనిఫెస్టోను నమ్మవద్దని మంత్రి భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. బుధవారం బీరకుప్పం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి అలాగే కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. నగరిలో రోజాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, సర్పంచ్ మునస్వామి, రామచంద్ర, శంకర్, విజయ్, గోవర్ధనం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో కుమారస్వామిరెడ్డి

విజయపురం: మండలంలోని కేవీపురం పంచాయతీ, కేవీ శ్రీరామపురం దళితవాడకు చెందిన టీడీపీ నాయకులు స్టాలిన్, ఏసు, రాజేష్, ప్రేమ్‌కుమార్, యువరాజ్, సుధా, మహేష్, దావీద్ బుధవారం నగరి లో మంత్రి రోజా సోదరుడు కుమార స్వామి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట వైస్ ఎంపీపీ బాలాజీ, నాయకులు హరినాయుడు, అరుణాచలం తదితరులు ఉన్నారు.

యువతకు పెద్దపీట వేసింది జగనన్నే



ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని కోరుతున్న నాయకులు

పాలసముద్రం: యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో కృషి చేశారని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ తులసి యాదవ్ తెలిపారు. బుధవారం శ్రీకావేరిరాజుపురం పంచాయతీలోని గ్రామాల్లో సిగింల్‌విండో చైర్మన్ గాలి జ్యోతి పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని కోరారు. ఎన్నికల హామీల్లో 99.5 శాతం పూర్తి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా చైర్మన్ పోలయ్య, సర్పంచ్ గాలి మహేష్, చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్దమండడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, రవిరెడ్డి, వేణు, గోపి, నరసింహనాయుడు, ప్రకాష్, ఆనందన్, షణ్ముగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మాకు మేలు చేశారు



డిప్యూటీ సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు

శ్రీరంగరాజపురం: మండలంలోని మెదవాడ గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సీఎం నారాయణస్వామి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తనకు, తమ కుటుంబానికి మేలు జరిగిందన్నారు. అందుకే జగనన్నకు మద్దతుగా మేం డిప్యూటీ సీఎం నారాయణస్వామి సమక్షంలో పార్టీలో చేరామని తెలిపారు. గతంలో టీడీపీ జెండా మోసి పార్టీ కోసం కష్టపడి పని చేస్తే టీడీపీ నాయకులు తమను బానిసలుగా, జెండా కూలీలుగానే చూసి అవమానించారని ఆరోపించారు. తాము జగనన్నకు మంచి చేయకపోయినా తమకు మంచి చేసిన జగనన్నకు మద్దతుగా నిలుస్తున్నామని తెలిపారు. అందుకే వైఎస్సార్‌సీపీలో చేరామని, జీడీనెల్లూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కృపాలక్ష్మికి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ రమణప్రసాద్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, నాయకులు ఆనంద్, వాసునాయుడు, జనార్ధన్, కుప్పయ్య, ఉమాపతి, భూపతిరెడ్డి, హరిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన సాధనే లక్ష్యం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి ఆర్కేరోజా



పుత్తూరు: మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన భవన కార్మికులు

- నగరిలో వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు
- సాదరంగా ఆహ్వానిస్తున్న మంత్రి రోజా
- నగరి శ్రేణుల్లో ఉత్సాహం

నగరి: సంక్షేమ పాలన సాధనే లక్ష్యంగా, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. బుధవారం నగరి రూరల్ మండలం నాగరాజు కుప్పం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శరత్ కుమార్, సెల్వం, మునిరాజ్, విజయ్, మహేష్, వినోద్, వెంకటేష్, శరత్, జగన్, శ్రీనివాసులు, కుప్పయ్య తదితర 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. బుధవారం మంత్రి రోజా నివాస కార్యాలయంలో వారు పార్టీలో చేరారు. మంత్రి కండువాలు వేసి వారిని సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పరిపాలన, నగరి నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి మంత్రి రోజా నాయకత్వంలో పనిచేయడానికి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఏలుమలైరెడ్డి, ఎంపీటీసీ చంద్రారెడ్డి, శేఖర్, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే భవన నిర్మాణ కార్మికులు

పుత్తూరు: అందరికీ మంచి చేస్తున్న జగనన్న వెంటే తాము నడుస్తామని పుత్తూరు, నగరికి చెందిన భవన నిర్మాణ కార్మికులు ప్రకటించారు. బుధవారం కృష్ణసముద్రం గ్రామానికి చెందిన మేస్త్రి సురేష్ ఆధ్వర్యంలో భవన కార్మికులకు చెందిన 50 కుటుంబాల వారు టీడీపీని వీడి పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. జగనన్న సైనికురాలిగా పనిచేస్తున్న మంత్రి రోజమ్మ గెలుపు కోసం పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో పుత్తూరు రూరల్ మండలం కృష్ణసముద్రం, నగరి మున్సిపాలిటీకి చెందిన చింతలపట్టెడ, నగరి రూరల్ మండలానికి చెందిన కాకివేడు గ్రామాలకు చెందిన భవన కార్మికులు కోటి, మణికంఠ, చిన్నరాజ్, మునికృష్ణ, శేఖర్, మునిరాజ్, దేవరాజ్, రామరాజ్, ప్రతాప్, జగదీష్, వెంకటేష్, సురేష్, కరుణ, డిల్లీ, సరసమ్మ, రంభ, శంకరయ్య, అముద తదితరులు ఉన్నారు.

నరసింహారెడ్డికి పలువురు నివాళి



జ్ఞానేంద్రరెడ్డి, దయాసాగర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు మహాసముద్రం నరసింహారెడ్డి అనారోగ్యంతో ఈ నెల 5వ తేదీ మృతి చెందిన సంగతి తెలిసిందే. బుధవారం పెనుమూరు మండలం పులికల్లులో ఆయన అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డెప్యూటీ సీఎం నారాయణస్వామి పులికల్లుకు చేరుకుని నరసింహారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరసింహారెడ్డి తమ్ముడు రాష్ట్రప్రభుత్వ సలహాదారులు, మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డిని, కుమారులు మహాసముద్రం దయాసాగరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. అలాగే చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసీ విజయానందరెడ్డి, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ కుమారుడు భూపేష్, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బుల్లెట్ సురేష్, మాజీ మంత్రి కుతూహలమ్మ కుమారుడు హరికృష్ణతో పాటు పలువురు జిల్లాలోని రాజకీయ ప్రముఖులు నరసింహారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు.



నరసింహారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాదిరికుప్పానికి ఎంతో చరిత్ర ఉంది



క్రేన్‌తో గజమాల వేసి మంత్రి, కృపాలక్ష్మికి స్వాగతం పలుకుతున్న కుటుంబ సభ్యులు

- ఎందరో గొప్ప వ్యక్తులు పాదాలు మోపిన గడ్డ ఇది
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కార్వేటినగరం: పాదిరికుప్పానికి ఎంతో గొప్పచరిత్ర ఉందని, అలాంటి గ్రామంలో నేను పుట్టి పెరగడం నా అదృష్టమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం రాత్రి మంత్రి స్వగ్రామం పాదిరికుప్పం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి, తన కుమార్తె కృపాలక్ష్మితో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ, దివంగత ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర రెడ్డి, ఎన్టీఆర్, నేటి ముఖ్యమంత్రి జగనన్న(చిన్నప్పుడు)వంటి మహా నేతలు పాదం మోపిన గడ్డ మా పాదిరికుప్పం గ్రామమని గర్వంగా చెబుతానని అన్నారు. తాను సమితి అధ్యక్షుడిగా ఉన్నప్పుడే దేశంలో ఎక్కడా లేనివిధంగా పాదిరికుప్పం దళితవాడకు ప్రభుత్వ పాఠశాలను తీసుకొచ్చానని గుర్తు చేశారు. పాదిరికుప్పంతో పాటు అప్పట్లో నాలుగు మండలాల్లో ప్రతి గ్రామానికీ ప్రభుత్వ పాఠశాలలు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని తెలిపారు. అలాంటి తన గ్రామంలో కొందరు నేను ఎక్కడా అభివృద్ధి చేయలేదని, తమ్ముళ్లకు, చెల్లెళ్లకు ద్రోహం చేశానని అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా కళ్లముందే కనిపిస్తోందని, కళ్లు లేని వారే తనపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

బ్రహ్మరథం పడుతున్నారు..

అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి స్వగ్రామం పాదిరికుప్పంలో చేసిన అభివృద్ధిని చూసి నేడు ప్రజలు గజమాలలు వేసి పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మచ్చ లేని నాయకుడిగా ఎదిగిన నారాయణస్వామి బిడ్డగా పుట్టడం తన అదృష్టంగా భావిస్తానని అన్నారు. అనంతరం చరణ్, దాము, చిరంజీవి కుటుంబ సభ్యులు మంత్రిని, కృపాలక్ష్మిని గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, జిల్లాప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, జిల్లా కోశాధికారి ధనుంజయరెడ్డి, రాష్ట్ర టెలికాం కార్యదర్శి బండి జగదీష్‌రెడ్డి, సుందర్‌రాజ్ పాల్గొన్నారు.

జగనన్న కోసం మేమంతా సిద్ధం





వేపగుంటలో ప్రచారంచేస్తున్న పార్టీ శ్రేణులు, తిమ్మాపురంలో మహిళా కౌన్సిలర్ల ప్రచారం

పుత్తూరు: సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయడానికి ఓటర్లు తాము సిద్ధం అంటున్నారని ఎంపీపీ మునివేలు తెలిపారు. రూరల్ మండల పరిధిలోని వేపగుంట గ్రామంలో బుధవారం జగన్ కోసం సిద్ధం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ సీఎం జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు, పుత్తూరులో మంత్రి రోజా చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. జగనన్న సీఎం అయిన తర్వాత మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నగరి నుంచి మంత్రి రోజమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్, లక్ష్మణమూర్తి, మోహన్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కౌన్సిలర్ల ప్రచారం

మున్సిపాలిటీలో బుధవారం మహిళా కౌన్సిలర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధిని మరింతగా సాధించుకోవాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మంత్రి రోజమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హేమలత, భానుమతి, రాధ, రాజేశ్వరి, షకీలా, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, నాయకులు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి



వెంకటేష్ మృతదేహం

శ్రీరంగరాజపురం: మండలంలోని కోటార్లపల్లె వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు.. కార్వేటినగరం గ్రామానికి చెందిన మునిరత్నం కుమారుడు వెంకటేష్ (21) 49 కొత్తపల్లిమిట్టలో తన అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడ నుంచి గంగాధరనెల్లూరు మండలం అగరమంగళం గ్రామంలో వెలసిన శ్రీగురప్ప అంకాలపరమేశ్వరి ఆలయంలో జరిగే అమావాస్య పూజకోసం వెళుతుండగా ప్రమాదం జరిగింది. చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై కోటార్లపల్లె వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించాడు.సమాచారం అందుకున్న ఎస్‌ఐ రాజా కుళ్లాయప్ప ఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.